సాక్షి కరీంనగర్

శనివారం | 29 | ఏప్రిల్ | 2023



న్యాయమూర్తికి ఘన వీడ్కోలు

కరీంనగర్‌క్రైం: జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సుజయ్ సీనియర్ సివిల్ జడ్జిగా మిర్యాల గూడకు బదిలీ అయ్యారు. బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జడ్జి జి.ప్రతిమ ఘనంగా సన్మానించారు.



క్రీడా శిబిరాలకు రండి..

కరీంనగర్‌లో వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభం అవుతున్నాయి. వచ్చేనెల 5నుంచి నెలరోజుల పాటు శిబిరాలు కొనసాగుతాయి. - IIలో▸

గరిష్టం/కనిష్టం
33.0/24.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. జిల్లాలో స్వల్పంగా వర్షం కురిసే అవకాశం ఉంది. గాలిలో తేమ అధికంగా ఉంటుంది. రాత్రి చలిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

రైతుల వివరాలు సేకరించాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న గరిమా అగర్వాల్

కరీంనగర్‌రూరల్: వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలు త్వరగా సేకరిం చి నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ మండలం నగునూరు, జూబ్లీనగర్ గ్రామాల్లో వడగండ్ల వానతో నష్ట పోయిన వరిపంటను పరిశీలించారు. కొను గోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొను గోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కాంటా పెట్టి రైసుమిల్లులకు తరలించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి మధు సూదన్, ఎంపీడీవో జగన్మోహన్‌రెడ్డి, తహసీ ల్దార్ నారాయణ, ఆర్ఐ రజనీకాంత్, మండల వ్యవసాయాధికారి సత్యం పాల్గొన్నారు.

ఎర్లీబర్డ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి



రశీదు తీసుకుంటున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్‌సిటీ: 2023–24 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నులు చెల్లించి 5శాతం రిబేట్ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ వై.సునీల్‌రావు కోరారు. కరీంనగర్‌లోని 33వ డివిజన్ మేయర్ క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం తన ఇంటిపన్నును రెవెన్యూశాఖ బిల్లు కలెక్టర్‌కు చెల్లించి, ప్రభుత్వం కల్పించిన ఎర్లీబ ర్డ్ స్కీం ద్వారా 5శాతం రిబేట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సునీల్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరంలో ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించిన వారికి ఎర్లీబర్డ్ స్కీం ద్వారా 5శాతం రాయితీ ఇస్తోందని తెలిపారు. స్కీం గడువు ఈ నెల 30 వరకు ఉంటుందని, రెండురోజులే అవకాశం ఉన్నందుకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ పొం దనివారు నగరపాలక సంస్థలో దరఖాస్తు చేసు కోవాలని ఈ సందర్భంగా సూచించారు.

రెజ్లర్లకు న్యాయం చేయండి



మాట్లాడుతున్న తిరుపతి

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలో ధర్నా చేస్తున్న మహి ళా రెజ్లర్లకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని మంకమ్మతోట కార్యా లయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. తమపై లైంగిక వేధిం పులకు పాల్పడ్డారని ప్రముఖ రెజ్లర్లు చేసిన ఫిర్యాదు తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు బేటీ బచావో బేటీ పడావో అంటూ సంబరాలు చేసుకుంటూనే మరోవైపు ఈ దారుణమైన నేరంలో నిందితు డైన బీజేపీ ఎంపీని రక్షించేందుకు ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. భవిష్యత్‌లో ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా కేం ద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మే నెల సదరం షెడ్యూల్ విడుదల

కరీంనగర్‌టౌన్: దివ్యాంగులకు వైకల్య నిర్ధార ణ సర్టిఫికెట్లు అందించేందుకు మే నెలలో నిర్వ హించే సదరం శిబిరం షెడ్యూల్‌ను శుక్రవారం జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రి మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్ విడుదల చేశారు. మే 2న ఆర్థో, 8న మానసిక రోగులు, 15న కంటిచూపు, 18న వినికిడి, మూగ, చెవుడు సంబంధిత సమస్యలు ఉన్నవారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారు. మే నెల సదరం తేదీలకు సంబంధించి ఈనెల 29న 11.30 గంటల నుంచి మీసేవ కేంద్రాల లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు వైద్య పత్రాలు, మీసేవలో బుక్ చేసుకున్న రశీదు, పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని క్యాంపుకు హాజరుకావాలని సూచించారు.

కోర్టులకు వేసవి సెలవులు

కరీంనగర్‌క్రైం: జిల్లాలోని సివిల్ కోర్టులకు మే 3వ తేదీ నుంచి 31 వరకు సెలవులు ప్రకటిస్తు న్నట్లు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సివిల్ కోర్టుల్లో విడతల వారీగా న్యాయమూర్తు లు అందుబాటులో ఉంటారు. క్రిమినల్ కోర్టు లు మాత్రం యథావిధిగా అందుబాటులో ఉం డనున్నాయి.

నెరవేరని లక్ష్యం

- వర్మీ కంపోస్టు కేంద్రాలపై నిర్లక్ష్యం
- ఎక్కడపడితే అక్కడ తడిచెత్త
- నగరంలో వెదజల్లుతున్న దుర్వాసన
- పట్టించుకోని నగరపాలక అధికారులు, పాలకులు



ఎక్కడిచెత్త అక్కడే కనిపిస్తున్న ఈ షెడ్డు నగరంలోని హౌసింగ్‌బోర్డు వర్మీకంపోస్టు కేంద్రం. రూ.లక్షలు ఖర్చుచేసి ఇక్కడ వర్మీ కంపోస్టు కేంద్రం ఏర్పాటు చేశారు. ఏళ్లు గడుస్తున్నా.. ఇంత వరకు ఒక్కబ్యాగ్ వర్మీ కంపోస్టు తయారు చేయలేదు. ఈ ఒక్క కేంద్రమే కాదు.. నగరంలోని ప్రతీ కేంద్రంలోనూ ఇదే పరిస్థితి.

కరీంనగర్‌సిటీ: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వర్మీ కంపోస్టు లక్ష్యం నెరవేరడం లేదు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పారిశుధ్య పనుల నిర్వహణలో నూతన విధా నాలు తీసుకొచ్చారు. తడిచెత్తతో వర్మీ కంపోస్టు, పొడిచెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించి బయో మైనింగ్ చేయాలని నిర్ణయించారు. రూ.లక్షలు ఖర్చుచేసి నగరంలోని పలుచోట్ల వర్మీ కంపోస్టు కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఎస్ఆర్ఆర్ కాలేజీ, హౌసింగ్‌బోర్డుకాలనీ, మానేరు డ్యాం పరిస రాలు, పద్మనగర్‌తో పాటు పలు వాటర్ ట్యాంక్ ఏరియాల్లో వర్మీ కంపోస్టు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో ఏఒక్క కేంద్రం వినియోగం లేదు. ఇళ్లలోనూ వర్మీ కంపోస్టు తయారు చేసు కోవాలని మొదట్లో విస్తృత ప్రచారం చేయగా.. అందుకు కావాల్సిన సహకారం అందించడంతో నగరపాలక అధికారులు వెనకడుగు వేస్తున్నారు.

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు సాధించేం దుకు నగరపాలక అధికారులు, పాలకులు వర్మీకంపోస్టు, బయో మైనింగ్‌కు చర్యలు తీసుకున్నారు. ఇంటింటా తడి–పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు 60డివిజన్ల పరి ధిలో ఇంటికి రెండు చొప్పున 1,03,450 చెత్త బుట్టలు అందించి, అవగాహన కల్పించారు.
- ఇంటింటా పొడి–తడి చెత్త సేకరించేందుకు వాహనాలు ఏర్పాటు చేశారు. తడిచెత్తను వర్మీకంపోస్టు కేంద్రాలకు, పొడిచెత్తను డం పింగ్‌యార్డ్‌కు తరలించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం కేవలం ఆరంభశూరత్వంగానే మిగిలిపోతోంది.
- మొదట తడిపొడి చెత్తను వర్మీ కంపోస్టు, డం పింగ్‌యార్డ్‌కు తరలించిన అధికారులు, తరు వాత నిర్లక్ష్యం చేయడంతో కేంద్రాలు నిరుప యోగంగా మారాయి.
- తడిచెత్తను వర్మీకంపోస్టు కేంద్రాలకు తర లిస్తున్నా.. నిర్వహణ సరిగా లేకపోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం తో వర్మీ కంపోస్టు ప్రాంతాలు దుర్గంధం వెద జల్లుతున్నాయి. ఫలితంగా వర్మీకంపోస్టు కేం ద్రాలు మూలకు పడ్డాయి.
- నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు కేంద్రాల నిర్మాణం, నిర్వహ ణకు కార్పొరేషన్ నుంచి రూ.లక్షలు వెచ్చిం చారు. ప్రతీనెల 10టన్నుల వర్మీకంపోస్టు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తరువాత నిర్వహణను గాలికి వదిలేశారు.
- ఫలితంగా తడిచెత్త తరలింపు నిలిచిపోయిం ది. నగరంలో ఎక్కడపడితే అక్కడ తడిచెత్త వేయడంతో పరిసరాలు దుర్వాసన వస్తు న్నాయి. చాలా వరకు తడిచెత్తను కేంద్రాలకు తలిస్తున్నామని అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పనితనం కనిపించడం లేదు.
- దీంతోపాటు ఇళ్లలోనే వర్మీ కంపోస్టు తయారు సే విధంగా నగరపాలక అధికారులు మొదట్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కువ అయిన వర్మీ కంపోస్టును కార్పొరేషన్ కొను గోలు చేస్తుందని ప్రచారం చేశారు. పలు ఇళ్ల లో స్వచ్ఛందంగా వర్మీ కంపోస్టు తయారు చేశారు. తరువాత కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రచారాలకే పరిమిత మైందని ప్రజలు పేర్కొంటున్నారు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా సర్వేలు చేసి నప్పుడు, స్వచ్ఛ సర్వేక్షణ్ లాంటి కార్యక్రమా లు చేపట్టినప్పుడు మాత్రమే మళ్లీ వర్మీకంపో స్టుపై హడావుడి చేయడం, తర్వాత వాటిని పక్కన పెట్టడం రివాజుగా మారిందనే ఆరోప ణలు నగరప్రజల నుంచి ఉన్నాయి.
- ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్మీ కం పోస్టు తయారీని ప్రోత్సహించాలని నగర ప్రజలు కోరుతున్నారు. వర్మీకంపోస్టు కేంద్రా లను త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగించే లా చర్యలు తీసుకుంటామని నగరపాలక అధికారి ఒకరు వివరణ ఇచ్చారు.

నగరపాలక సంస్థ పరిధిలో చెత్త సేకరణ ఇలా..

డివిజన్లు	60
ఇళ్లు	91,521
రోజూ చెత్తఉత్పత్తి	180 మెట్రిక్ టన్నులు
అందించిన చెత్తడబ్బాలు	1,03,450
స్వచ్ఛఆటోలు	35
ప్రైవేట్ ఆటోలు	28
రిక్షాలు	150
ట్రాక్టర్లు	29
చెత్త డబ్బాలు	180
చెత్తను వేరుచేస్తున్న ఇళ్లు	49,000 (సుమారు)

కారోబార్లకు కష్టాలే..

- అత్తెసరు వేతనాలు.. కానరాని గుర్తింపు
- పీజీ చదివినా.. పారిశుధ్యం పని చేయాల్సిందే
- మే 5వ తేదీ నుంచి సమ్మెకు దిగుతున్న సిబ్బంది

జిల్లా	గ్రామ పంచాయతీలు	సిబ్బంది	కారోబార్‌లు
కరీంనగర్	330	1,252	245
జగిత్యాల	414	1,651	326
పెద్దపల్లి	315	1,254	214
రాజన్నసిరిసిల్ల	262	1,035	223



మానకొండూర్: సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: కారోబార్.. అంటే గ్రామ పంచాయతీకి ఆల్‌రౌండర్. ఇంటి పన్నులు, రికార్డుల నిర్వహణ, సమాచారం, జనన–మరణాల నమోదు, పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, తాగునీరు, పారిశుధ్యం, మురుగు నిర్వహణ, డ్రైవిం గ్, మెకానిక్, వీధిదీపాలు.. ఒకటేమిటి.. పం చాయతీ పరిధిలో దాదాపు 30కిపైగా విధులు నిర్వ హిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతీ గ్రామ పంచాయతీకి వీరు ఆరో ప్రాణం. అంతటి ప్రాధాన్య మున్న కారోబార్, పంచాయతీ సిబ్బంది తమకు కనీస వేతనాలు, హక్కుల కోసం సమ్మెకు దిగుతు న్నారు. ఇప్పటికే సమ్మె నోటీసులను ఆయా జిల్లాలో పంచాయతీ అధికారులకు అందజేశారు.

అసలేంటి విధానం?

గ్రామ పంచాయతీలో వివిధ పనుల నిర్వహణకు స్థానికులను గతంలో కారోబార్‌లుగా నియమించు కుంది. వీరిని పంచాయతీ తీర్మానం ద్వారా విద్యార్హ తలు, నైపుణ్యం ఆధారంగా వీరిని చేర్చుకునేవారు. ఉదాహరణకు డిగ్రీ ఆపైన చదివిన వారికి బిల్ కలెక్ట ర్, రికార్డుల నిర్వహణ వంటి పనులు, డ్రైవింగ్, ఎల క్ట్రీషియన్, ప్లంబర్ పని తెలిసిన వారికి అవే ఉద్యో గాలు, మిగిలిన వారిని సఫాయి కార్మికులుగా నియ మించుకునేవారు. వీరిలో రికార్డుల నిర్వహణ, బిల్లుల వసూలు, సమాచార సేకరణ వంటి రాతప నులు చూసేవారిని కారోబార్‌లుగా, మిగిలిన వారిని సిబ్బందిగా పిలిచేవారు.

- ఇదే క్రమంలో 2019లో ప్రభుత్వం జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లను నియమిం చుకుంది. అదే సమయంలో ప్రభుత్వం జీవో నెం .51 విడుదల చేసింది. దీని ప్రకారం.. గ్రామ పం చాయతీలో పనిచేసే సిబ్బందిని మల్టీపర్పస్ వర్కర్(ఎంపీడబ్ల్యూ)గా నామకరణం చేసింది. ఏ పనిచెబితే ఆ పని చేయాల్సి ఉంటుంది.
- ప్రతీ గ్రామానికి ఐదుగురు చొప్పున వీరిని నియ మించారు. ఒకప్పుడు రూ.2,000 నుంచి రూ.3,000లకు పనిచేసిన వీరికి జీవో నెం.51 కారణంగా రూ.8,500 చొప్పున వేతనం ఇచ్చే వారు. ప్రతీ 500 మందికి ఒక కారోబార్ ఉండా లన్న నిబంధన తీవ్ర ప్రతికూలంగా మారింది. వెయ్యి జనాభా ఉన్న గ్రామంలో ఐదుగురు కారోబార్‌లు ఉంటే అందులో కేవలం ఇద్దరికే రూ.8,500 చొప్పున ఇస్తారు. దాన్నే అంతా పం చుకోవాల్సిన దుస్థితి. డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్ ప్రమాదవశాత్తు మరణించినా.. వారి కుటుం బాలకు పరిహారం దక్కడం లేదు.
- ప్రస్తుతం దాదాపుగా అన్ని గ్రామాల్లో కారోబార్ లు జేపీఎస్‌లకు సహాయకులుగా వ్యవహరిస్తు న్నారు. అలా కుదరని పక్షంలో జీవో 51 ప్రకారం .. డిగ్రీ, పీజీలు చదివినా సరే డ్రైవింగ్, ప్లంబింగ్, చివరికి సఫాయి కార్మికునిగా కూడా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 30 ఏళ్లుగా సేవలంది స్తున్న తమకు ఎప్పటికైనా మంచి భవిష్యత్తు దక్కుతుందన్న ఆశతో విధులు నిర్వహిస్తున్నారు.

వీరి డిమాండ్లు ఏంటి?

- గతంలో కారోబార్లుగా వ్యవహరించిన అం దరినీ జేపీఎస్‌లకు సహాయకులుగా అధికారికంగా నియమించాలి. వీరికి గ్రామ పంచాయతీ కార్యదర్శి హోదా కల్పిస్తూ.. రూ.21,500 వేతనం అందించాలి.
- 500 ఒక కారోబార్ కాకుండా.. గ్రామపం చాయతీలో ఇప్పటికే పనిచేస్తున్న కారో బార్లందరికీ రూ.15,500 చొప్పున వేత నాలు ఇవ్వాలి.
- కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి.
- జీవో నెం.51కు కారోబార్లు సిబ్బంది సమ స్యలకు అనుగుణంగా సవరణలు చేయాలి.
- కారోబార్, సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ, పింఛన్ సదుపాయం కల్పించాలి.
- సిబ్బందిలో ఎవరు ప్రమాదవశాత్తు మర ణించినా వారికి రూ.10 లక్షల నష్టప రిహారం చెల్లించాలి.

వెంటనే ప్రభుత్వం స్పందించాలి



ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 51 కారణంగా కారోబార్లు, సిబ్బంది అనేక రకాలుగా ఇబ్బం దులు పడుతున్నారు. ముఖ్యంగా మల్టీపర్పస్ వర్కర్ పేరిట అందరినీ దాదాపుగా సఫాయి కార్మికులుగా చూస్తున్నారు. విధినిర్వహణలో మా ప్రాణాలు పోయినా.. పరిహారం కూడా అందడం లేదు. ప్రస్తుత ధరలకు అనుగుణం గా వేతనాలు ఇవ్వాలి.

– బింగి గణేశ్, తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ సిబ్బంది యూనియన్

ఓటరు జాబితాలో మార్పులు నిరంతర ప్రక్రియ



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

కరీంనగర్: ఓటరు జాబితాలో చేపట్టే మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియని కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఓటర్ల జాబి తాను సవరించేందుకు మార్పులు, చేర్పుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, ఇందుకు రాజకీయ పా ర్టీల ప్రతినిధులకు సహకరించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం ఎఫ్ఎల్ సీ నిర్వహించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఈఆర్‌ఓలు రాజకీయ పార్టీల నుంచి వచ్చే ఫిర్యాదులపై ప్రతివారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్ని పోలింగ్‌కేంద్రాల్లో బూత్ లెవల్ ఏజెంట్లను నియ మించాలని, ఇదివరకే ఏర్పాటు చేసినవారిలో మా ర్పులు ఉన్నట్లయితే తెలియజేయాలని అన్నారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్లను ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగాలని కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. ధాన్యం తేమశాతం బట్టి కేంద్రాల నుంచి మిల్లులకు ఏ రోజుకారోజు తరలిం చాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని, అవసరం మేర వాహనా లు, హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి రోజు ధాన్యం కొనుగోలు వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని మండలాల వారీగా ఇన్‌చార్జీలు, తహసీల్దార్లు సమీక్షించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్‌లాల్, డీసీవో శ్రీమాల, డీఆ ర్‌డీవో శ్రీలత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, సివి ల్ సప్లై డీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి మార్కెట్‌కు మూడు రోజులు సెలవు



జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్లో క్వింటాల్ పత్తి గరిష్ఠంగా రూ.7,650 పలికింది. శుక్రవారం మార్కెట్‌కు 44 వాహనాల్లో 816 క్వింటాళ్ల పత్తిని రైతులు అమ్మకానికి తీసు కొచ్చారు. క్వింటాల్‌కు మోడల్ ధర రూ.7,500, కనిష్ఠ ధర రూ.6,800 పలికింది. గన్నీ సంచుల్లో తెచ్చిన పత్తిని క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.7050, మోడల్ ధర రూ.6,600, కనిష్ఠ ధర రూ.6,000కు ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. శని, ఆదివారాలు సాధారణ, సోమవారం మేడే సంద ర్భంగా సెలవు ఉంటుందని, మంగళవారం క్రయ విక్రయాలు యథావిధిగా కొనసాగుతాయని గూగులోతు రెడ్డినాయక్ వివరించారు.

రైతువేదికలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమావేశం



నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్యదర్శులు

శంకరపట్నం(మానకొండూర్): జిల్లాకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లాస్థాయి సమావేశం శుక్రవారం శంకరప ట్నం మండలం తాడికల్ రైతువేదికలో జరిగింది. జిల్లాలోని 228మంది జేపీఎస్, 12మంది ఓపీఎస్‌ల పాల్గొ న్నారు. ఏప్రిల్ 11నాటికి జేపీఎస్‌ల శిక్షణాకాలం ముగిసిందని, రెగ్యులర్ చేయాలని మండల, జిల్లా స్థాయిలో అధికారులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. శుక్రవారంనాటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో సమ్మెలో పాల్గొ నాలని తీర్మానం చేశామని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 53మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మృతిచెందారని, వారి కుటుంబాలకు కారుణ్యనియామకం కాలేదని జూనియర్ పం చాయతీ కార్యదర్శుల కార్యాచరణ రిప్రజెంటేటీవ్ నిమ్మ మల్లికార్జున్ ఆరోపించారు.

సమాజ మార్పుకోసం తపించిన వ్యక్తి 'పరిపాటి'

- హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- దివంగత మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్దన్‌రెడ్డి విగ్రహావిష్కరణ



మాట్లాడుతున్న హరియాణా గవర్నర్ దత్తాత్రేయ

జమ్మికుంట: రాజకీయంగానే కాకుండా, సమాజం లో మార్పుకోసం తపించిన వ్యక్తి దివంగత మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్దన్‌రెడ్డి అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. జమ్మికుం ట పట్టణంలో ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం కుష్ఠు నివారణ సంఘ, గ్రామీణ నవ నిర్మాణ్ సమితి వ్యవ స్థాపకుడు, దివంగత మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్దన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని కేవీకే ఆవరణలో జీఎన్ఎన్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్సీ సురభివాణీదేవి, బిహార్ రాజ్యసభ సభ్యుడు అనిల్ హెగ్డే, స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లతో కలిసి బండారు దత్తాత్రేయ ఆవిష్క రించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దత్తాత్రేయ మాట్లాడుతూ.. అనాటి కమలాపూర్ నియోజవర్గానికి స్వతంత్ర, జనతా పార్టీ నుంచి జనార్దన్‌రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తు చేశారు. రాజకీయాల కన్నా సమాజసేవలో ఎక్కువగా కొనసాగాడని కొనియాడారు. కుష్ఠురోగు లకు ఇండ్లు, ఉపాధి, దళితులకు 500ఎకరాల్లో వ్యవ సాయం నేర్పించిన వ్యకి అని గుర్తు చేశారు. వ్యవసా యంలో సేంద్రియ, డ్రోన్ పరిజ్ఞానం రైతులకు అం దించేందుకు కృషి చేశారని తెలిపారు. ఖాదీ ప్రతీష్టాన్ చైర్మన్‌గా అనాడు దివంగత ప్రధాని పీవీ నరసింహారావు కొనసాగగా.. జనార్దన్‌రెడ్డి వైస్‌చై ర్మన్‌గా సేవలందించారని అన్నారు. అంతకుముం దు కేవీకేలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. సేంద్రియ వ్యవసాయంలో రాణిస్తున్న ఉత్తమ రైతు లు శ్రీకాంత్, మల్లికార్జున్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మీతిరు పతిరెడ్డి సుధాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కేవీకే ప్రధాన కార్యదర్శి విజయ్‌గోపాల్‌రెడ్డి, ప్రొ ఫెసర్ గోపాల్‌రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగయ్య, చంద్ర శేఖర్, ప్రవీణ్‌రెడ్డి, శరత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుగు ణాకర్‌రావు, సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్, వేణుగోపాల్, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

19 కేంద్రాలు.. 14,188 మంది అభ్యర్థులు

- రేపే కానిస్టేబుల్ రాత పరీక్ష
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన పోలీసుశాఖ
- కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేత
- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- సీపీ సుబ్బారాయుడు



ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పిస్తున్న అడిషనల్ డీసీపీ(అడ్మిన్)చంద్రమోహన్



పాల్గొన్న ఇన్విజిలేటర్లు

కరీంనగర్‌క్రైం: పోలీసు కానిస్టేబుల్ మెయిన్స్ రాతపరీక్షకు సర్వం సిద్ధమైంది. పోలీసుశాఖలోని వివిధ విభాగాల్లో స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(సివిల్/ఏఆర్/టీఎస్ఎస్పీ/ఎస్పీ ఎఫ్/ఎస్ఏఆర్ సీపీఎల్/ఎస్ఎఫ్‌వో) అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా రాత పరీక్ష ఈనెల 30న జరుగనుంది. ఇందుకోసం కరీంనగర్‌లో 19 పరీక్షకేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరగనుంది. పోలీసుశాఖ ఆధ్వర్యంలో పరీక్షనిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు ప్రత్యేక శిక్షణ అందించారు. పరీక్ష సమయంలో సెంటర్లకు సమీపంలో జిరాక్స్ సెం టర్లు మూసిఉండేలా చర్యలు తీసుకోవాలని సీపీ ఎల్.సుబ్బారాయుడు అధికారులను ఆదేశిం చారు. లాడ్జిల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలిక లపై నిఘా పెడుతున్నారు. అక్రమాలకు పాల్ప డితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీపీ ఆదే శాల మేరకు అడిషనల్ డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో రీజినల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీల క్ష్మి, బయోమెట్రిక్ అధికారి టి.మురళి, చీఫ్ సూప రింటెండెంట్లు, అబ్జర్వర్లు పరీక్ష నిర్వహణ అంశా లపై చర్చించారు.

అభ్యర్థులకు ముఖ్య సూచనలు

- టీఎస్ఎల్ఆర్‌బీ తుది నిర్ణయం మేరకు హాల్ టికెట్ జారీ అయ్యింది. డూప్లికేట్ హాల్ టికెట్లు జారీ చేయడం కుదరదు. పరీక్షా హాల్లోకి అభ్యర్థి ప్రవేశం పూర్తి కట్టుదిట్టంగా ఉంటుంది.
- పరీక్ష ప్రారంభం అయిన తర్వాత అభ్యర్థు లను హాల్లోకి అనుమతించరు. అదే విధంగా పరీక్ష పూర్తయ్యేంతవరకు కూడా అభ్యర్థులు పరీక్షాహాలును వదిలి వెళ్లరాదు.
- అభ్యర్థులు పరీక్షాహాల్లోకి నిర్ణీత సమయానికి ఒకగంట ముందుగానే చేరుకోవాలి. నిమిషం ఆలస్యంగా వచ్చినా కేంద్రంలోకి అనుమతిం చరు. అభ్యర్థి హాల్‌టికెట్‌ను పరీక్షాకేంద్రం ప్రవేశద్వారం వద్ద తప్పనిసరిగా చూపించాలి. లేకుంటే అనుమతించరు.
- ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, వాచ్, క్యాలిక్యులేటర్లు, లాగ్ టేబుళ్లు, పర్సులు, చార్ట్స్, విడి కాగితాలు, రికార్డింగ్ పరికరాలు హాల్లోకి అనుమతించరు.
- పరీక్షా సమయంలో అభ్యర్థి బయోమెట్రిక్ వివరాలు తీసుకుంటారు. సిబ్బంది మరిచిపో యినా.. అభ్యర్థులు అడిగి బయోమెట్రిక్ వివ రాలు నమోదు చేయించుకోవాలి. హాల్‌టికెట్ లో ఇన్విజిలేటర్ సమక్షంలో సంతకంచే యాలి. చేతులకు, పాదాలకు మెహందీ, సిరా లాంటివి పెట్టుకోవద్దు.

హాల్‌లోకి తీసుకెళ్లాల్సినవి..

- బ్లాక్ లేదా బ్లూపాయింట్ పెన్ను
- తుది పరీక్ష హాల్‌టికెట్
- ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డు (పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటర్‌గుర్తింపుకార్డు, ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లో ఏదో ఒకటి)

క్లుప్తంగా

వందో మన్ కీ బాత్ విజయవంతం చేయండి



కరీంనగర్‌టౌన్: దేశవ్యాప్తంగా ప్రజలతో మమేకం కావడానికి, కేంద్ర ప్రభుత్వ పనితీరును, దేశ ప్రగతిని వివరించడానికి, సలహాలు, సూచనలు స్వీకరించడానికి ప్రధాని మోదీ చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఈ నెల 30న ప్రధాని మోదీ వందో మన్ కీ బాత్ ఉంటుందని, జిల్లావ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌లలో విజయవంతం చేయాలని కోరారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, క్లాం వాసుదేవరెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, మండల అధ్యక్షులు, మన్ కీ బాత్ మండల కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కాంటాలు వేయలేదని కలెక్టర్‌కు ఫోన్



శంకరపట్నం(మానకొండూర్): తాడికల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేయకపోవడంతో అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తిందని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం చింతగుట్ట గ్రామంలో అకాల వర్షానికి నేలవాలిన వరిని పరిశీలించారు. తాడికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతుల సమస్యలు తెలుసుకున్నారు. కాంటాలు వేయకపోవడంతో అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడగా తూకాలు వేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సత్యనారాయణరావు, జహంగీర్, మల్లారెడ్డి, శ్రీనివాస్, చందు, రాజయ్య పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిబిరాలకు రండి

- మే 3 వరకు దరఖాస్తు గడువు
- 5 నుంచి జూన్ 5 వరకు శిక్షణ



గతేడాది సమ్మర్ క్యాంపులో చిన్నారులు (ఫైల్)

కరీంనగర్ స్పోర్ట్స్: వేసవి సెలవులు వచ్చాయంటే నగరంలో ఆటల సందడే సందడి. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ చిన్నారులు ఆడుకుంటూ కనిపిస్తారు. ఇక కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియం పిల్లలు, తల్లిదండ్రులతో ఉదయం, సాయంత్రం కిక్కిరిసిపోతుంది. ఏటా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను అట్టహాసంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది కూడా శిబిరాలకు దరఖాస్తు చేసుకోవాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు సూచించారు.

27 క్రీడాంశాలు.. పౌష్టికాహారం

ఈ వేసవిలో 27 క్రీడాంశాల్లో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బేస్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, తైక్వాండో, జూడో, కరాటే, కిక్‌బాక్సింగ్, స్కేటింగ్, వాటర్ స్పోర్ట్స్, రెజ్లింగ్, సాఫ్ట్‌బాల్, వుషు, యోగా, నెట్‌బాల్, టగ్‌ఆఫ్‌వార్ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ శిబిరాలకు వచ్చే చిన్నారులకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించనున్నారు.

5 నుంచి ప్రారంభం..

వేసవి శిక్షణ శిబిరాలు వచ్చే నెల 5 నుంచి ప్రారంభం కానున్నాయి. అంబేడ్కర్ స్టేడియంతోపాటు నగరంలోని ఎంపిక చేసిన పలు కేంద్రాల్లో జూన్ 5 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. 14 ఏళ్లలోపు వయసున్న బాలబాలికలు మాత్రమే అర్హులు. చిన్నారులు 27 క్రీడాంశాల్లో తమకు నచ్చిన క్రీడను ఎంచుకునే అవకాశం ఉంది. ప్రతీరోజు ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు శిక్షణనిస్తారు. మే 3వ తేదీలోపు దరఖాస్తును అంబేడ్కర్ స్టేడియంలో అందజేయాలని నగరపాలక సంస్థ తెలిపింది.

క్రీడా హబ్‌గా మార్చేందుకు..



కరీంనగర్‌ను క్రీడా హబ్‌గా మార్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నాం. గతేడాది అధిక సంఖ్యలో చిన్నారులు శిక్షణ పొందారు. ఈసారి శిబిరాలను కూడా పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి.

– యాదగిరి సునీల్‌రావు, మేయర్, కరీంనగర్

దరఖాస్తు చేసుకోవాలి..



త్వరలో ప్రారంభం కానున్న వేసవి శిక్షణ శిబిరంలో దరఖాస్తు చేసుకున్న వారికే అవకాశం ఉంటుంది. దరఖాస్తు ఫాంలు స్టేడియంలో అందుబాటులో ఉంటాయి. పూర్తి వివరాలు నమోదు చేసి, మే 3వ తేదీలోగా అక్కడే అందజేయాలి.

– కీర్తి రాజవీరు, డీవైఎస్‌వో

రహదారిపై ఆర్టీసీ బస్సు బీభత్సం

- ఆటోను ఢీకొట్టి, గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన వైనం
- 8 జీవాలు మృతి
- కాపరి పరిస్థితి విషమం
- ముగ్గురికి గాయాలు







మృతిచెందిన జీవాలను పరిశీలిస్తున్న పోలీసులు, బోల్తాపడిన ఆటో, సంపత్‌కు సీపీఆర్ చేస్తున్న ఉద్యోగి ఇర్ఫాన్

కరీంనగర్‌రూరల్: ఓ ఆర్టీసీ బస్సు రాజీవ్ రహదారిపై బీభత్సం సృష్టించింది. డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో 6 మేకలు, 2 గొర్రెలు మృతిచెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. కాపరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం గొర్రెల కాపరి బండి సంపత్ తన గొర్రెలు, మేకలను రాజీవ్ రహదారి దాటిస్తున్నాడు. దీంతో ఓ ఆటో అక్కడే ఆగింది. ఆ సమయంలో గోదావరిఖని నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి, ఆటోను ఢీకొట్టి, గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రూ.లక్ష విలువైన జీవాలు మృత్యువాత పడ్డాయి. బస్సు బలంగా తాకడంతో ఆటో పల్టీలు కొడుతూ గొర్రెల కాపరి సంపత్‌ను ఢీకొట్టి, బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దపల్లి జిల్లా ఎలిగేడుకు చెందిన లక్ష్మి, ఆమె కూతురు ఆశ్రిత, కుమారుడు దినేశ్‌లకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడి, అపస్మారకస్థితిలో ఉన్న గొర్రెల కాపరి సంపత్‌కు ఎల్‌ఎండీ ఎస్సారెస్పీలో పని చేస్తున్న ఉద్యోగి అబ్దుల్ ఇర్ఫాన్ సీపీఆర్ చేసి, ప్రాణాలు కాపాడారు. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సంపత్‌ను చల్మెడ ఆనందరావు ఆసుపత్రికి, తల్లీపిల్లలను కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా బస్సు, ఆటో డ్రైవర్లు అక్కడి నుంచి పారిపోయారు. గొర్రెల కాపరి కుమారుడు చందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ విజ్ఞాన్‌రావు తెలిపారు.

'ఆరోగ్య మహిళ'పై అవగాహన కల్పించండి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్

కరీంనగర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అందించే వైద్య సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆరోగ్య మహిళ, కంటివెలుగు, గర్భిణుల నమోదు తదితర అంశాలపై వైద్యారోగ్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ వ్యాధినైనా మొదటి దశలో గుర్తించి, చికిత్స అందించినప్పుడే శాశ్వతంగా నయం చేయగలుగుతామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి ఎక్కువ మంది మహిళలు హాజరయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 18 ఏళ్లు పైబడి, ఇప్పటికే రెండుసార్లు కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకున్న వారికి ప్రికాషనరీ డోసు అందించాలని సూచించారు. గర్భిణుల వివరాలను వందశాతం నమోదు చేయడంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవం చేయించుకునేలా ప్రోత్సహించాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డీఎంహెచ్‌వో లలితాదేవి, డీఆర్డీవో శ్రీలత, డీడబ్ల్యూవో సబితా కుమారి, ప్రోగ్రాం అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

చిన్నారికి ఉచితంగా గుండె శస్త్రచికిత్స



ఆపరేషన్ అనంతరం అక్షితతో వైద్యులు

కరీంనగర్‌రూరల్: నగునూరు ప్రతిమ ఆసుపత్రిలో పదేళ్ల చిన్నారికి అరుదైన గుండె శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా చేశారు. పూర్తి వివరాలను శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రానికి చెందిన చిగురాల శారద–సతీశ్ దంపతులకు కవల ఆడపిల్లలున్నారు. ఒకరు పుట్టుకతోనే దివ్యాంగురాలు కాగా రెండో కూతురు అక్షిత (10) తీవ్రమైన ఛాతినొప్పి, ఆయాసం, శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతోంది. గుండె సంబంధిత వ్యాధి ఉందని తెలియడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వ్యవసాయ కుటుంబం కావడంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని పరిస్థితి. ఈ క్రమంలో ఇటీవల నగునూరులోని ప్రతిమ ఆసుపత్రిని సంప్రదించారు. శస్త్రచికిత్సకు అవసరమైన రూ.5 లక్షలు చెల్లించలేని వారి దీనస్థితిని చూసి దవాఖానా చైర్మన్ బోయినపల్లి శ్రీనివాస్‌రావు ఉచితంగా చేయాలని వైద్యులను ఆదేశించారు. రెండు రోజుల క్రితం కార్డియాలజిస్ట్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ అవీస్ సనర్, నిఖిల్ ఆధ్వర్యంలో పాపకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి, గుండె ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. చిన్నారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, త్వరలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేస్తామని తెలిపారు. వైద్యులను డీన్ ఆచంట వివేకానంద్, సీఏవో రామచందర్‌రావులు అభినందించారు.

ఒకేరోజు నాలుగు పరీక్షలు సరికాదు



మాట్లాడుతున్న మణికంఠరెడ్డి

కరీంనగర్: ఒకేరోజు నాలుగు పోటీ పరీక్షలు నిర్వహించడం సరికాదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30న నాలుగు పరీక్షలు నిర్వహించేందుకు నిర్ణయించి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. అన్నింటికి అర్హులైనవారు వాటిని ఎలా రాస్తారని ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజినీరింగ్(ఏఈ), జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) పరీక్షలు ఉన్నాయని తెలిపారు. అధికారులు ఇష్టానుసారంగా పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని, రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేర్వేరు తేదీల్లో పరీక్షలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చ రమేశ్, జేరిపోతుల జనార్దన్, రామారపు వెంకటేశ్, సంగెం మధు, జిల్లా నాయకులు మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్, విష్ణు, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటున్నారని కేసీఆరే చెప్పారు

- ఆ ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్

హుజూరాబాద్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు దళితబంధు డబ్బుల నుంచి రూ.3 లక్షలు లంచం తీసుకుంటున్నారని స్వయంగా సీఎం కేసీఆర్ చెప్పారని, పత్రికలో, ప్రతిపక్షాలో ఆరోపణ చేయలేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వారి పార్టీ ఎమ్మెల్యేల మీద ఆయనే ఆరోపణ చేస్తున్నారని.. ఆ ఎమ్మెల్యేలను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితబంధు డబ్బు పేదల డబ్బని.. దాన్ని తీసుకోవడం నేరమన్నారు. బాధితులకు డబ్బులు వాపస్ ఇప్పించాలని కోరారు. దళితులందరికీ ఈ పథకం అందేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో 17,600కు పైగా కుటుంబాలకు దళితబంధు ఇస్తామన్నారు కానీ ఇంకా పూర్తిగా అందలేదని తెలిపారు. 3 వేల కుటుంబాలకు అసలే రాకపోగా, చాలా కుటుంబాలకు రెండో విడత అందలేదని చెప్పారు.

ఆధారాలు చూపిస్తే ముక్కు నేలకు రాస్తా

- ఎమ్మెల్యే ఈటలకు రాజేందర్‌కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సవాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: నియోజకవర్గానికి మంజూరు చేసిన దళిత బంధు యూనిట్ల లెక్కపై దమ్ముంటే చర్చకు రావాలని ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ హుజూరాబాద్‌లో దళిత బంధు ఇవ్వలేదని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 18,021 యూనిట్లు అందించామని, అయినప్పటికీ ఎమ్మెల్యే ఇంకా 3 వేల మందికి ఇవ్వాలని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలను మందలించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై ఆధారాలు చూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానన్నారు. నియోజకవర్గంలో ఎంత మందికి దళిత బంధు ఇచ్చారో ఎమ్మెల్యేగా లెక్క తెలుసుకోకుండా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్లు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగేశ్



నగేశ్

హుజూరాబాద్: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ తర్వాత బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీలు, సంబరాలు జరుపుకోవాలని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగేశ్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సర్కారు ఎందుకు పంటల బీమా పథకం నుంచి వైదొలగిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు రైతులు అకాల వర్షాలతో కన్నీళ్లు పెట్టుకుంటే బీఆర్‌ఎస్ ప్లీనరీలు జరుపుకుంటారా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన పంట నష్ట పరిహారం రూ.10 వేలు ఏమయ్యాయని మండిపడ్డారు. రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదన్నారు. రాష్ట్ర మంత్రులు పొలం బాట పట్టి, పంట నష్టం వివరాలు తెలుసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం 40 శాతం వరి పంట కోసినా చాలావరకు ధాన్యం మార్కెట్‌కు రాకపోవడంతో వర్షాలకు పొలాల్లోనే తడిసి, పాడైపోయిందని పేర్కొన్నారు. అలాగే మొక్కజొన్న, పత్తి పంటలు కూడా దెబ్బతిన్నాయని చెప్పారు. వరి రైతులకు ఎకరాకు రూ.25 వేలు, పత్తి రైతులకు ఎకరాకు రూ.50 వేలు, మామిడి రైతులకు ఎకరాకు రూ.75 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు.

రైతులను ఆదుకోవడంలో బీఆర్‌ఎస్ విఫలం



కరీంనగర్‌టౌన్: అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో బీఆర్‌ఎస్ సర్కారు విఫలమైందని బీజేపీ జాతీయ నాయకుడు, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పొల్సాని సుగుణాకర్‌రావు ఆరోపించారు. కరీంనగర్‌లోని చైతన్యపురిలో గల తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయని కారణంగా రైతులు పరిహారం పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు రూ.30 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మే 6న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొండగట్టులో నిర్వహించనున్న శ్రీరామనామ మహా యజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమితి కో–కన్వీనర్ కన్నబోయిన ఓదెలు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్: శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టెస్ట్–2023 పోస్టర్‌ను నగరంలోని కళాశాలలో శాతవాహన యూనివర్సిటీ వీసీ మల్లేశం శుక్రవారం ఆవిష్కరించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్ రెడ్డి అన్ని వర్గాల పేద విద్యార్థులకు విద్యనందించడానికి స్కాలర్‌షిప్ పేరిట మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. ఈ అవకాశాన్ని పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రమేశ్ రెడ్డి మాట్లాడుతూ.. టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు బహుమతితోపాటు వందశాతం ఫీజు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. మే 1న క్రిస్టియన్ కాలనీలోని మిషన్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న వైఎస్.రావు కాంప్లెక్స్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, రెండు నుంచి 5వ బహుమతులకు టాబ్స్ ఇస్తామని, మెరిట్ విద్యార్థులకు వంద శాతం రాయితీ కల్పిస్తామని చెప్పారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలను సన్మానిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డీన్ జగన్మోహన్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాస్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



టెస్టుల్లో శ్రీలంక 'సెంచరీ' విజయం

బౌలర్లు రమేశ్ మెండిస్ (5/64), ప్రభాత్ జయసూర్య (2/88), అసిథా ఫెర్నాండో (3/30) రాణించడంతో... ఐర్లాండ్‌తో గాలెలో జరిగిన రెండో టెస్టులో శ్రీలంక ఇన్నింగ్స్ 10 పరుగుల తేడాతో గెలిచింది. దాంతో కరుణరత్నే కెప్టెన్సీలోని శ్రీలంక రెండు టెస్టుల సిరీస్‌ను 2–0తో సొంతం చేసుకుంది. 1982లో టెస్ట్ హోదా పొందిన శ్రీలంక జట్టుకిది 100వ టెస్టు విజయం కావడం విశేషం. ఓవర్‌నైట్ స్కోరు 54/2తో ఆట చివరిరోజు శుక్రవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఐర్లాండ్ 77.3 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది.

సెమీఫైనల్లో సుమిత్ నగాల్



రోమా గార్డెన్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో భారత అగ్రశ్రేణి ప్లేయర్ సుమిత్ నగాల్ వరుసగా మూడో విజయంతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. రోమ్‌లో శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సుమిత్ 7–5, 6–0తో మాక్స్ హూక్స్ (నెదర్లాండ్స్)పై గెలుపొందాడు. 87 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ తన ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు.

సాత్విక్–చిరాగ్ జోడీకి పతకం ఖాయం

సింధు, ప్రణయ్‌లకు నిరాశ



దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఒక పతకం ఖాయమైంది. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లి కనీసం కాంస్య పతకాన్ని ఖరారు చేసుకుంది. క్వార్టర్ ఫైనల్లో సాత్విక్–చిరాగ్ ద్వయం 21–11, 21–12తో అహసాన్–హెంద్రా సెతియవాన్ (ఇండోనేసియా) జోడీని ఓడించింది. ఈ గెలుపుతో సాత్విక్–చిరాగ్ 1978 తర్వాత ఆసియా చాంపియన్‌షిప్ పురుషుల డబుల్స్‌లో ఫైనల్ చేరిన, పతకాన్ని ఖరారు చేసుకున్న భారతీయ జోడీగా గుర్తింపు పొందింది. 1978లో ప్రకాశ్ పదుకొనే–సయ్యద్ మోడీ జోడీ భారత్‌కు రజత పతకం అందించింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో భారత స్టార్ పీవీ సింధు 21–18, 5–21, 9–21తో ఆన్ సె యంగ్ (దక్షిణ కొరియా) చేతిలో ఓడిపోయింది. కాంటా సునెయామ (జపాన్)తో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో హెచ్‌ఎస్ ప్రణయ్ తొలి గేమ్‌ను 11–21తో కోల్పోయి, రెండో గేమ్‌లో 9–13తో వెనుకబడిన దశలో గాయంతో వైదొలిగాడు. మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సిక్కి రెడ్డి–రోహన్ కపూర్ (భారత్) జోడీ 18–21, 21–19, 15–21తో దెజాన్–గ్లోరియా విడ్‌జాజా (ఇండోనేసియా) జంట చేతిలో ఓడిపోయింది.

రన్నరప్ కార్తీక్ వెంకటరామన్



చెన్నై: సన్‌వే ఫార్మెంటెరా అంతర్జాతీయ చెస్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ కార్తీక్ వెంకటరామన్ రన్నరప్‌గా నిలిచాడు. స్పెయిన్‌లో ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత 10 రౌండ్ల తర్వాత ఫెడోసీవ్ వ్లాదిమిర్ (రష్యా), కార్తీక్ వెంకటరామన్ (భారత్), ప్రణవ్ (భారత్), లియోన్ ల్యూక్ మెండోకా (భారత్) ఏడు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. విజేతను నిర్ణయించేందుకు ఈ నలుగురి మధ్య ప్లే ఆఫ్ గేమ్‌లను నిర్వహించారు. వ్లాదిమిర్, కార్తీక్ ఫైనల్ చేరగా.. ఫైనల్లో కార్తీక్‌పై నెగ్గి వ్లాదిమిర్ విజేతగా నిలిచాడు.

లక్నో పరుగుల సునామీ

- మేయర్స్, స్టొయినిస్, బదోని, పూరన్ మెరుపులు
- 56 పరుగులతో పంజాబ్‌పై జయభేరి



'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్టొయినిస్

మొహాలీ: వారంకిందట గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో చేతిలో బోలెడు వికెట్లున్నా తక్కువ లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది లక్నో సూపర్ జెయింట్స్. ఇప్పుడిదే జట్టు పంజాబ్ కింగ్స్‌పై పరుగుల పంజా వేసింది. ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు చేసి మరీ 56 పరుగులతో ఘనవిజయం సాధించింది. మొదట లక్నో 20 ఓవర్లలో 5 వికెట్లకు 257 పరుగుల భారీస్కోరు చేసింది. స్టొయినిస్ (40 బంతుల్లో 72; 6 ఫోర్లు, 5 సిక్సర్లు), మేయర్స్ (24 బంతుల్లో 54; 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), పూరన్ (19 బంతుల్లో 45; 7 ఫోర్లు, 1 సిక్స్), బదోని (24 బంతుల్లో 43; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. తర్వాత పంజాబ్ 19.5 ఓవర్లలో 201 పరుగులకు ఆలౌటైంది. అథర్వ (36 బంతుల్లో 66; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు.

దంచుడే... దంచుడే...

మేయర్స్ రెండో ఓవర్లో పెట్టిన ధనాధన్ ముహూర్తం తర్వాత వచ్చిన వారంతా దంచేసేలా చేసింది. రాహుల్ (12) నిరాశపరచగా... గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్, రజా, రబడలు వేసిన పవర్‌ప్లేలో మేయర్స్ 'నాటు నాటు' కొట్టుడుతో 20 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. ఇంకో ఫోర్ కొట్టి జోరుమీదున్న అతన్ని రబడ బోల్తా కొట్టించాడు. కానీ పవర్‌ప్లేలో లక్నో 74/2 స్కోరు చేసింది. ఓపెనర్ల ఆట ముగిసినా... దూకుడైతే ఎంతకీ ఆగలేదు. బదోని, స్టొయినిస్‌ల బ్యాట్లు కూడా భారీ షాట్లపైనే గురి పెట్టడంతో 7.4 ఓవర్లలోనే స్కోరు 100 దాటింది. గుర్నూర్ వేసిన ఆ ఎనిమిదో ఓవర్లో ఇద్దరు చెరో 6, 4లతో 24 పరుగులు పిండారు. ఆటలోనే హైలైట్స్ చూపెట్టడంతో 10 ఓవర్లలో లక్నో 128/2 స్కోరు చేసింది. కాసేపటికి 6 కొట్టిన బదోని మరుసటి బంతికి అవుటైతే... తర్వాత వచ్చిన పూరన్ హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. ఇలా ఆకాశమే హద్దుగా సాగిన లక్నో స్కోరు 15.5 ఓవర్లోనే 200 పరుగులు దాటింది. స్టొయినిస్ 31 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. డెత్ ఓవర్లలో స్టొయినిస్, పూరన్ అవుట్ కావడంతో ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు నమోదైంది. లేదంటే స్కోరు చరిత్ర మారేది! 2013లో పుణే జట్టుపై బెంగళూరు 263 పరుగులు చేసింది.

200 పైచిలుకు తీసుకొచ్చినా...

ధావన్ (1), ప్రభ్‌సిమ్రన్ (9) నిరాశపరిచినప్పటికీ అథర్వ, రజా (22 బంతుల్లో 36; 4 ఫోర్లు, 1 సిక్స్) జట్టు స్కోరును 100 దాటించారు. ఆ తర్వాత లివింగ్‌స్టోన్ (23; 2 ఫోర్లు, 1 సిక్స్), జితేశ్ (24; 3 సిక్స్‌లు), స్యామ్ కరన్ (11 బంతుల్లో 21; 2 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు.

స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: రాహుల్ (సి) షారుఖ్ (బి) రబడ 12; మేయర్స్ (సి) ధావన్ (బి) రబడ 54; బదోని (సి) చహర్ (బి) లివింగ్‌స్టోన్ 43; స్టొయినిస్ (సి) జితేశ్ (బి) కరన్ 72; పూరన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) అర్ష్‌దీప్ 45; హుడా (నాటౌట్) 11; కృనాల్ (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 257. వికెట్ల పతనం:** 1–41, 2–74, 3–163, 4–239, 5–251. **బౌలింగ్:** గుర్నూర్ 3–0–42–0, అర్ష్‌దీప్ 4–0–54–1, రబడ 4–0–52–2, రజా 1–0–17–0, చహర్ 4–0–29–0, స్యామ్ కరన్ 3–0–38–1, లివింగ్‌స్టోన్ 1–0–19–1.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రభ్‌సిమ్రన్ (సి) సబ్–సామ్స్ (బి) నవీనుల్ 9; ధావన్ (సి) కృనాల్ (బి) స్టొయినిస్ 1; అథర్వ (సి అండ్ బి) బిష్ణోయ్ 66; రజా (సి) కృనాల్ (బి) యశ్ 36; లివింగ్‌స్టోన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బిష్ణోయ్ 23; స్యామ్ కరన్ (సి) బదోని (బి) నవీనుల్ 21; జితేశ్ (సి) రాహుల్ (బి) యశ్ 24; షారుఖ్ (సి) బిష్ణోయ్ (బి) యశ్ 6, చహర్ (సి) హుడా (బి) యశ్ 0; రబడ (బి) నవీనుల్ 0; అర్ష్‌దీప్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (19.5 ఓవర్లలో ఆలౌట్) 201. వికెట్ల పతనం:** 1–3, 2–31, 3–109, 4–127, 5–152, 6–178, 7–192, 8–193, 9–197, 10–201. **బౌలింగ్:** స్టొయినిస్ 1.5–0–21–1, మేయర్స్ 1–0–4–0, బదోని 0.1–0–0–0, నవీనుల్ 4–0–30–3, అవేశ్ 2–0–28–0, మిశ్రా 2–0–23–0, బిష్ణోయ్ 4–0–41–2, యశ్ 3.5–0–37–4, కృనాల్ 1–0–13–0.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	8	5	3	10	0.939
లక్నో	8	5	3	10	0.841
గుజరాత్	7	5	2	10	0.580
చెన్నై	8	5	3	10	0.376
బెంగళూరు	8	4	4	8	-0.139
పంజాబ్	8	4	4	8	-0.510
కోల్‌కతా	8	3	5	6	-0.027
ముంబై	7	3	4	6	-0.620
హైదరాబాద్	7	2	5	4	-0.725
ఢిల్లీ	7	2	5	4	-0.961

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

కోల్‌కతా x గుజరాత్ (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
ఢిల్లీ x హైదరాబాద్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

బ్రిజ్‌భూషణ్‌పై 'ఎఫ్‌ఐఆర్' నమోదు

- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీ పోలీసుల చర్య
- కొనసాగుతున్న రెజ్లర్ల నిరసన



సుప్రీం కోర్టు ఆదేశాలను నేను స్వాగతిస్తున్నా. ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం నాకూ మంచిదే. విచారణలో వారికి అన్ని విధాలా సహకరిస్తా. విచారణ కమిటీలు ఏర్పాటు చేసినప్పుడు కూడా నేను ప్రశ్నించలేదు. రెజ్లర్లు మరికొంత సమయం ఆగాల్సింది. కానీ వారు కోర్టుకు వెళ్లారు. ఎవరి పట్లా తప్పుగా వ్యవహరించలేదు. నాకు నాపై నమ్మకముంది.
–బ్రిజ్‌భూషణ్ సింగ్

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి ఎట్టకేలకు ఢిల్లీ పోలీసులు స్పందించారు. శుక్రవారం సుప్రీంకోర్టులో వాదనల సందర్భంగా బ్రిజ్‌భూషణ్‌పై 'ఎఫ్‌ఐఆర్' నమోదు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తి చేశారు. బ్రిజ్‌భూషణ్‌పై కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. మైనర్ రెజ్లర్ చేసిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుంటూ 'పోక్సో యాక్ట్' ప్రకారం ఒక ఎఫ్‌ఐఆర్... ఇతర రెజ్లర్లు చేసిన ఫిర్యాదుల ప్రకారం మరో ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేశారు. రెండింటిపై సత్వర విచారణ చేపడతామని పోలీసులు చెప్పారు. ఈ అంశంపై మే 5న మరోసారి విచారిస్తామని, ఆలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నిరసన చేస్తున్న రెజ్లర్లు, ఫిర్యాదు చేసిన వారి జాబితాలో ఉన్న ఒక మైనర్ రెజ్లర్ భద్రతకు సంబంధించి కూడా ఢిల్లీ పోలీసులు బాధ్యత తీసుకోవాలని కూడా సుప్రీం సూచించింది. 'మైనర్ రెజ్లర్‌కు ఉన్న ముప్పును దృష్టిలో పెట్టుకుంటూ తగినంత భద్రత కల్పించాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను ఆదేశిస్తున్నాం. ఇతర రెజ్లర భద్రతను కూడా ఆయన సమీక్షించాలి. దర్యాప్తునకు సంబంధించిన డాక్యుమెంట్ల విషయంపై గోప్యత కూడా పాటించాలి' అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహలతో కూడా బెంచీ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు బజరంగ్, వినేశ్, సాక్షి తదితర రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద తమ నిరసన కొనసాగిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులు నిర్ణయించడం పట్ల రెజ్లర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఎఫ్‌ఐఆర్ మాత్రమే కాదు, బ్రిజ్‌భూషణ్ అరెస్ట్ అయ్యే వరకు ఇది కొనసాగుతుందని బజరంగ్ స్పష్టం చేశాడు. 'విజయం దిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. అయితే మా నిరసన ఇక్కడైనా కొనసాగుతుంది. ఆయనను అన్ని పదవుల నుంచి తప్పించడంతో పాటు జైలుకు పంపాల్సిందే. లేదంటే విచారణను ప్రభావితం చేస్తాడు' అని రెజ్లర్ సాక్షి మలిక్ పేర్కొంది.



వినేశ్ ఫొగాట్, సంగీత ఫొగాట్, సాక్షి

'కరెంట్ కట్'



'ఢిల్లీ పోలీసులు మా పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. ఎఫ్‌ఐఆర్ నమోదైంది కాబట్టి నిరసన ముగించమని ఒత్తిడి తెస్తున్నారు. కరెంట్ కట్ చేసి గేట్లు మూసేశారు. భోజనం, నీళ్లు కూడా లోపలికి రానివ్వడం లేదు. నేను ఏసీపీతో మాట్లాడాను. ఏం చేస్తారో చేసుకోండి అని ఆయన జవాబిచ్చాడు. వారు ఏం చేసినా మా ఆందోళన కొనసాగిస్తాం. మీ ఇంటి ఆడపిల్లలైతే ఇలాగే చేస్తారా. బ్రిజ్‌భూషణ్ చట్టంకంటే పెద్దవాడిగా మారిపోయాడు' (అర్ధ రాత్రి 12 గంటలకు పరిస్థితి).

సిసింద్రీలకు సమ్మర్ కేర్!





ఎండలు మండిపోతున్నాయి. ఇప్పుడే వేసవి సెలవులు మొదలయ్యాయి. ఇక పిల్లల ఆటలు, పాటలు అంటూ ఎక్కువ సేపు బయటే తిరుగుతూ ఉంటారు. తిండీ, నిద్రనూ కూడా నిర్లక్ష్యం చేసి మరీ ఆటల్లో మునిగిపోతారు. సమ్మర్‌లో చిన్నపిల్లలను నిర్లక్ష్యం చేస్తే త్వరగా డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే వడదెబ్బ, చర్మ సమస్యలతో సహా మరెన్నో అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంది. అందుకే వాళ్లను ఈ కాలంలో మరింత జాగ్రత్తగా చూసుకోవాలి.

మధ్యాన్నం పూట బయటకు పంప వద్దు

వేసవిలో పిల్లలు ఎక్కువగా ఆటలు ఆడుకోవడానికి.. బయటకు వెళ్లిపోతారు. అయితే మధ్యాహ్న సమయం లో మాత్రం పిల్లలను బయటకు అనుమతించవద్దు. ఆ సమయంలో ఎండ ఎక్కువగా ఉంటుంది, రేడియేషన్ కూడా ఎక్కువగా ఉంటుంది. బయట వాతావరణం చాలా వేడిగా ఉండడం వల్ల పిల్లల శరీర ఉష్ణోగ్రత పెరిగి.. చెమట ఎక్కువగా పడుతుంది. ఒంట్లో నీరు వేగంగా ఆవిరై... డీహైడ్రేషన్‌కు గురవుతారు. ఇవి వడదెబ్బకు దారితీస్తాయి. ఉదయం, సాయంత్రం ఎండలేని సమయాల్లోనే పిల్లలను బయటకు అనుమతించాలి.

ఏం చేయాలి మరి?

మధ్యాహ్న సమయంలో పిల్లలకి కథలు చెప్తూ, పుస్తకాలు చదివిస్తూ, బొమ్మలు వేయిస్తూ, ఇంట్లో ఆడుకునే ఆటలు ఆడుకునేలా చూడాలి. పజిల్స్ ఇవ్వడం, అంత్యాక్షరి, వర్డ్ బిల్డింగ్ వంటివి ఆడించాలి. వారికి ఆసక్తి ఉన్న అంశంపై మరింత ఎక్కువ ఏకాగ్రత చూపేలా లేదా రాని సబ్జెక్టును నేర్చుకునేలా చేయాలి.

మసాలాలు, జంక్ ఫుడ్ జోలికి వెళ్లవద్దు..

వేసవిలో కారం, మసాలా, వేపుళ్లు, స్వీట్లు వంటి వాటికి దూరంగా ఉంచాలి. కారం, మసాలాలు తింటే మరింత వేడి చేసే ప్రమాదం ఉంది. పిజ్జా, బర్గర్, అలాగే నిల్వ ఆహారాన్ని ఇవ్వకూడదు. ఇవన్నీ దాహాన్ని మరింత పెంచుతాయి. ఎక్కువగా ఇంట్లో తాజాగా వండిన ఆహారాన్నే తీసుకునేలా చూడాలి. అలాగే లేస్, కుర్కురేలు వంటివి అసలు మంచిది కాదు. వీలయినంత వరకు ఇంట్లో వండిన చిరుతిళ్లే అలవాటు చేయాలి.

సౌకర్యంగా ఉండే దుస్తులు

బయటి వాతావరణం వేడిగా ఉన్నప్పుడు చిన్నారులకు తేలికైన, కాటన్ వస్త్రాలను వేయాలి. ఇవి సింథటిక్, ఇతర ఫ్యాబ్రిక్స్ కంటే చెమటను ఎక్కువగా పీల్చేసుకుంటాయి కాబట్టి బేమజాలకు పోకుండా పిల్లలకు లేత రంగులలో ఉండే కాటన్ దుస్తులను వేయడం ఉత్తమం. అలాగే రెండుపూటలా స్నానం చేయించడం మంచిది. బయట ఆటలాడి వచ్చినా, ఇంట్లోనే ఉన్నా కూడా పిల్లలకు చెమట పడుతుంది. అలాగే వదిలేస్తే అలర్జీలు వస్తాయి. అందువల్ల గోరువెచ్చటి నీటితో రెండుపూటలా స్నానం చేయించాలి.

పండంటి ఆరోగ్యం కోసం..

సాధారణంగా వేసవిలో పిల్లల చర్మం పొడిబారి, దురద, మంట వంటి పలురకాల ఎలర్జీలు మొదలవుతుంటాయి. అటువంటి లక్షణాలు కనిపించినప్పుడు వారు డీహైడ్రేషన్‌కు గురైనట్లు గుర్తించాలి. యూరిన్‌కు అతి తక్కువగా వెళ్లడం, కడుపునొప్పి, తలనొప్పి, వికారంగా ఉన్నా.. జాగ్రత్తగా గమనించాలి. మామిడి, ద్రాక్ష, పైనాపిల్, పుచ్చ, కమలాజ్యూస్‌లు పట్టించాలి. రోజూ ఉదయం గ్లాసు కొబ్బరినీళ్లు ఇవ్వాలి. ఇందులోని పొటాషియం వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. పిల్లలతో రోజుకి కనీసం రెండు లీటర్ల నీటిని తాగించడం అన్నింటికన్నా ముఖ్యం. సబ్జానీళ్లు ఇస్తే మరీ మంచిది.

చల్లటి పదార్థాలు ఇవ్వద్దు

వేసవిలో తాపం ఎక్కువగా ఉండటం సహజం. చల్లటివి ఏమైనా తినాలని, తాగాలనీ అనిపిస్తుంది. అలాగని ఫ్రిజ్‌లో పెట్టి.. తీసిన వెంటనే తిన్నా అవి ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. పిల్లలు ఫ్రిజ్ నీళ్లు తాగితే.. జలుబు చేసే అవకాశం ఉంది. దానికన్నా కుండ నీళ్లు తాగించడం చాలా మంచిది.

మజ్జిగ ఇవ్వండి

మధ్యాహ్నం భోజనం తర్వాత పలుచటి మజ్జిగలో చిటికెడు జీలకర్ర పొడి, ఉప్పు, పావుచెక్క నిమ్మరసం కలిపి తాగిస్తే జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది. మజ్జిగలో కాల్షియం, విటమిన్ బి 12, పొటాషియం అందుతాయి. ఇవి తలనొప్పి, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని స్తాయి. క్యారెట్, కీర దోస ముక్కలపై కాస్త నిమ్మ రసం, చిటికెడు ఉప్పు చల్లి తినిపించడం మంచిది. ముఖ్యంగా డీ హైడ్రేషన్‌కు గురి కాకుండా చూసుకోవాలి.

సన్‌స్క్రీన్

మీ పిల్లలు బయటకు వెళ్లేప్పుడు.. అతిగా ఎక్స్‌పోజ్ అయ్యే భాగాలకు సన్‌స్క్రీన్ లోషన్ రాయడం మంచిది. సన్‌స్క్రీన్ పిల్లలను వడదెబ్బ, రాషెస్ నుంచి రక్షిస్తుంది. మీ పిల్లలు బయట ఉండే సమయం బట్టి.. సన్‌స్క్రీన్ రెండు సార్లు రాసినా పర్వాలేదు.

కూలింగ్ గ్లాసెస్

మీ పిల్లలు ఎండల్లో బయటకు వచ్చినప్పుడల్లా.. కూలింగ్ గ్లాసెస్ పెట్టుకునేలా చూడండి. కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుంటే.. సూర్యుని కిరణాలు డైరెక్ట్‌గా కళ్లల్లో పడవు. కళ్లు సేఫ్‌గా ఉంటాయి. కుదిరితే.. క్యాప్ పెట్టుకుంటే ఇంకా మంచిది.. ఎండ డైరెక్ట్‌గా వారి తల మీద పడదు. ఎండ తలమీద పడితే.. తలనొప్పి, వినుగు, కళ్లు తిరిగే అవకాశం ఉంటుంది. బయట నుంచి ఇంటికి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లతో కళ్లు శుభ్రంగా కుడిగితే.. వారికి ప్రశాంతంగా ఉంటుంది.

వేసవి ఫ్లూ

5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఏడాది పొడవునా ఈ సమస్యలు తరచుగా వస్తాయి. కాబట్టి వారిని ఎండలో తిరగనీయకుండా ఉంచాలి. సాయంత్రం వేళ లేదా ఉదయం పూట వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఆడుకోవడానికి అనుమతివ్వండి. వారికి సరైన పౌష్టికాహారం ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచవచ్చు.

కీటకాల బెడద

ఎండాకాలంలో దోమలు చిరాకు పుట్టిస్తాయి. దోమలే కాకుండా ఇతర కీటకాల కాటుకు పిల్లలు గురయ్యే అవకాశం ఉంది. ప్రభావిత ప్రాంతంలో దురద, వాపు వస్తాయి కాబట్టి వైద్యుల సూచన మేరకు పిల్లల కోసం ప్రత్యేకమైన దోమల నివారణ మందులను వాడేందుకు ప్రయత్నించండి.

ఈతకు వెళుతుంటే...

చెరువులు.. బావులకు సరదాగా ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలి. కొంత మంది పాత బావుల్లో కూడ ఈతకు వెళతారు. ఇలాంటి సమయంలో కొన్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు పిల్లలు ఈత కొట్టే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలు రోజంతా బయట ఆడుకుంటారు, ఈ సమయంలో వారు తినడం, తాగడం మర్చిపోతారు. అటువంటి పరిస్థితిలో, వారి ఆహారంపై మరింత శ్రద్ధ వహించడం మంచిది.

మామిడిపళ్లు తినేముందు...

మామిడి పండ్లను తినేముందు వాటిని కనీసం ఒక గంట పాటు నీటిలో నానబెట్టాలని అమ్మమ్మలు, నానమ్మలు సలహా ఇస్తూ ఉంటారు. కారణం ఏమిటంటే, మామిడిపండ్లలో ఫైటిక్ ఆమ్లం ఉత్పత్తి అవుతుంటుంది. ఇలా అధికంగా ఉత్పత్తి అయ్యే ఈ యాసిడ్‌ను తొలగించడానికి నీళ్లలో నానబెట్టాలి. వివిధ కూరగాయలు, ధాన్యాలు, పప్పులు వంటి వాటిలో ఈ ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇలా నానబెట్టడం వల్ల అది విచ్ఛిన్నమైపోతుంది. ఈ ఫైటిక్ యాసిడ్ అదనపు వేడిని కూడా ఉత్పత్తి చేస్తుంది. నీటిలో నానడం వల్ల ఈ అదనపు వేడి తగ్గిపోతుంది.



టాక్సిన్లను తొలగిస్తుంది

మామిడి పండ్లను తినడానికి ముందు గంటపాటు నీళ్లలో నానబెట్టడం వల్ల వాటి తొక్కపై ఉండే కనిపించని నూనె తొలగిపోతుంది. అది కొందరిలో ఎలర్జీలు కలిగించే అవకాశం ఉంది. అలాగే పాలీఫెనాల్స్, టానిన్లు వంటి సూక్ష్మ పదార్థాల మిశ్రమం తొక్క పైన ఉండే అవకాశం ఉంది. అవి శరీరంలో చేరితే దురద, బొబ్బలు రావడానికి కారణం అవుతుంది. మామిడిపండ్లు నానబెట్టడం వల్ల అవన్నీ తొలగి పండు తినడానికి అనువుగా సురక్షితం గా మారుతుంది.

మామిడి పండ్లను ఇలా నీటిలో నానబెట్టడం వల్ల వాటి రుచి కూడా బాగుంటుంది. ప్రత్యేకించి ఆ పండ్లను ఫ్రిడ్జ్‌లో ఉంచినట్లయితే వాటిని కచ్చితంగా నీళ్ళల్లో నానబెట్టాలి. ఎందుకంటే ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆ పండులో ఉండే కొన్ని సమ్మేళనాలు పండు వాసనను, రుచిని మార్చేస్తాయి. నీళ్లలో నానబెట్టడం వల్ల వాటి సహజమైన తీపి, సువాసనను తిరిగి పొందవచ్చు.

నులి పురుగుల నివారణకు...



పిల్లలు కొన్నిసార్లు ఎంత రుచిగా చేసి పెట్టినా సరే, ఆకలి కావడం లేదంటారు. తరచూ విరేచనాలు చేసుకుంటారు. బరువు తగ్గిపోయి బలహీనంగా కనిపిస్తుంటారు. ఎందుకు ఇలా అవుతోందో తెలియక తల్లిదండ్రులు ఆందోళన చెందుతారు. నిజానికి ఇవి ప్రమాదకరమైన వ్యాధి లక్షణాలేమీ కాదు. కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి. వాటిని ఎలా నివారించాలో తెలుసుకుందాం...

తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారు. ఆకలి మందగించి ఒక్కోసారి ప్రాణాల మీదికి కూడా వస్తుంది.

కడుపులో నులి పురుగులు పోవడానికి...

- వేప నూనె పది చుక్కలు చక్కెరలోవేసి లోపలకు తీసుకుంటే క్రిములు నశిస్తాయి
- గుప్పెడు లేత వేప చిగురు, అర చెంచా ఉప్పు, అర చెంచా పసుపు కలిపి మాత్రల్లా చేసుకొని రాత్రి నిద్రించే ముందు ఒక మాత్ర వేసుకుంటే నులిపురుగులు నశిస్తాయి.
- పచ్చి బొప్పాయి కాయకు గాట్లు పెట్టగా వచ్చిన పాలు చెంచా, ఆముదం చెంచా కలిపి తాగితే. పురుగులు పడిపోతాయి.
- ఎండించిన వేప పువ్వు 50 గ్రాములు. మిరియాల పొడి చెంచా, ఉప్పు చెంచా కలిపి ప్రతిరోజు భోజనంలో మొదటి ముద్దగా కలుపుకుని తినాలి, లేదా గ్లాసు నీటిలో ఒక చెంచా వేసి సగం అయ్యే వరకు మరిగించి కషాయం లాగా తాగినా కూడా నులిపురుగులు నశిస్తాయి.
- వీటన్నింటినీ చేయడం కష్టం అనుకుంటే ఆల్బెండిజాల్ ట్యాబ్లెట్‌ను పదిహేను రోజులకొకసారి చొప్పున నెలరోజులు వాడాలి. ఒక నెల గ్యాప్ ఇచ్చి అదే రిపీట్ చేయాలి.